www.vimalvimarsh.com

ISSN : 2348 - 5884

# विमल-विमर्श

## वार्षिक शोध–पत्रिका

**A Multi-disciplinary Refereed Research Journal**

**Vol. 1 (Special Edition)**

**Year : 6, 2018**

## INTERNATIONAL CONFERENCE

**Executive Editor**

**Dr. P.K. Jayalakshmi**

**Editor**

**Vinay Kumar Shukla *'Vidrohi'***

**St. Joseph's College for Women (A)**

Reaccredited by NAAC with A Grade

Visakhapatnam - 530 004 (A.P.), Ph. : 0891-255834

e-mail : sjcwvizag@gmail.co... web : www.stjosephsvizag...

**Vimal Vimarsh - International Peer Reviewed Research Journal**

**Executive Editor :**

**Dr. P.K. Jayalakshmi,**

HOD Hindi, St. Joseph's College for Women (A), Visakhapatnam

**ISSN : 2348-5884**

**Price : 500/- ($ 20)**

***Editorial Address :***

Vill. & PO-Raipur (Pokhta), PS-Padari

Dist.-Mirzapur -231001 (U.P.)

Mob.- 9415695663

Email : vimalvimarsh@gmail.com

***Printed at :***

Friendship Graphics,

Ram Nagar, Visakhapatnam.

Phone : 0891-6643352

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | కళాప్రపూర్ణ ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ రచనలు-మహిళాభ్యుదయం | - ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న | 1 |
| 2. | స్వరం మారుతున్న స్త్రీ వాద ఉద్యమం | - డా॥ తరపట్ల సత్యనారాయణ | 6 |
| 3. | అక్షరాల సాక్షిగా 'మంజు' ఆత్మఘోష | - డా. గుమ్మా సాంబశివరావు | 10 |
| 4. | పురుషాధిక్యతపై గళమెత్తిన స్త్రీవాదం | - డాక్టర్. రెంటపల్లి. రవీంద్రభాస్ | 14 |
| 5. | ఆచార్య కొలకలూరి ఇనాక్ కవిత్వం దళిత స్త్రీవాదం | - డా॥ యం. విజయశ్రీ | 18 |
| 6. | తెలుగునాట - స్త్రీవాద ఉద్యమాలు | - డా॥ ఎన్.హెచ్.పి కిరణ్ కుమార్ | 22 |
| 7. | స్త్రీవాద సాహిత్యం - నిన్న-నేడు-రేపు | - డాక్టర్ పి.ఉష | 26 |
| 8. | మహిళాసాధికారత డా॥ బి.ఆర్ అంబేద్కర్ | - డా॥ చదలవాడ విజయ్ కుమార్ | 29 |
| 9. | చలం నవలలు - వైవాహిక సంబంధాలు | - డా॥ వి. ఎన్. మంగాదేవి | 32 |
| 10. | సేవారంగంలో మహోన్నత స్త్రీలు | - డా॥ చామర్తి అన్నపూర్ణ | 36 |
| 11. | 'స్వేచ్ఛ' నవల - స్త్రీలు | - డా. జూరెడ్డి నిర్మల | 42 |
| 12. | విముక్త కథలు-మహిళా జాగృతి | - డా॥ అయ్యగారి సీతారత్నం | 46 |
| 13. | తెలుగు సాహిత్యంలో స్త్రీవాదం | - డా. మధుర మురళీకృష్ణ | 51 |
| 14. | దళిత స్త్రీ వాదం | - డా॥వై. విజయానంద రాజు | 54 |
| 15. | స్త్రీ పక్షపాతి శ్రీపాద | - డా॥ కె.సురేశ్ కుమార్<br>- డా॥ సిహెచ్.కిశోర్ | 59 |
| 16. | తొలితరంనాటి చైతన్యజాడలు | - డా. టి. జాన్ కిరణ్ బాబు | 63 |
| 17. | స్వాతంత్ర్యోద్యమంలో స్త్రీలు | - శ్రీ జి. శ్రీనివాస్<br>- డి. ఎస్. ప్రత్యూష | 67 |
| 18. | విలక్షణ దృక్పథాల విముక్త | - డా॥ జి. పద్మప్రియ | 71 |
| 19. | తెలుగు సాహిత్యంలో స్త్రీవాదం | - డా॥ గుంటుపల్లి గౌరి | 75 |
| 20. | స్ఫూర్తి ప్రదాతలు - చిట్టగాంగ్ విప్లవ వనితలు | - డా॥ యస్. దివిజాదేవి | 80 |
| 21. | భావ కవిత్వం - స్త్రీ జీవిత చిత్రణ | - డా ॥ పెద్దింటి ముకుందరావు | 84 |
| 22. | తెలుగు సాహిత్యంలో మహిళా సాధికారత | - శ్రీమతి నేమాని శారద | 88 |
| 23. | రంగనాయకమ్మ కథలు - స్త్రీవాద దృక్పథం | - డా. కోలా శేఖర్ | 91 |
| 24. | స్త్రీవాదకవిత్వం | - డా॥ కె. వెంకటరమణ | 96 |
| 25. | మొల్ల - స్త్రీ అభ్యుదయ కాంక్ష | - డా॥ అల్లంశెట్టి నాగజ్యోతి | 100 |
| 26. | తెలుగు నాటక సాహిత్యం - స్త్రీవాద దృక్పథం | - డా.జి.వెంకట లాల్ | 104 |
| 27. | ఉత్తరాంధ్ర స్త్రీ వాద సాహిత్యోద్యమంలో 'ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక' | - డా॥పులపర్తి శ్రీనివాసరావు | 108 |
| 28. | "ఋణానుబంధ రూపేణా" నవల-మహిళా సాధికారికత | - డా. ఒభిన్ని శ్రీహరి | 112 |
| 29. | ప్రపంచీకరణ మార్కెట్‌లో మహిళ | - డా॥ మంథని శంకర్ | 117 |

# 15. స్త్రీ పక్షపాతి శ్రీపాద

**డా॥ కె.సురేశ్ కుమార్**
తెలుగు అధ్యాపకులు
టి.ఆర్.ఆర్. ప్రభుత్వ కళాశాల
కందుకూరు, ప్రకాశం జిల్లా, 9440543860

**డా॥ సిహెచ్.కిశోర్**
తెలుగు అధ్యాపకులు
కె.వి.ఆర్. కళాశాల
నందిగామ, కృష్ణాజిల్లా.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి (23-04-1891 -- 25-02-1961) కవి, పండితులు, వైద్యులు, పత్రికాధిపతి, సంపాదకులు, నాటకకర్త, నటుడు, నాటక ప్రయోక్త, అవధాని, నవలాకారుడు, వ్యాసకర్త, బహుగ్రంథకర్త అన్నింటినీ మించి తెలుగు కథకుడు. తొలి తరం కథారచయితల్లో ఒకరు.

శుద్ధ శ్రోత్రియ కుటుంబంలో శాస్త్రిగారు శ్రీ లక్ష్మీపతి సోమయాజులు, మహాలక్ష్మీ సోదెమ్మ దంపతులకి 23-04-1891 న నేటి తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం తాలూకాలోని పొలమూరు గ్రామంలో జన్మించారు. వీరి తండ్రి వేదం, శ్రౌతం, జ్యోతిష్యం, స్మార్తం, ధర్మశాస్త్రం, మంత్రశాస్త్రంలో గొప్ప పేరున్నవారు. ఆంగ్లచదువులు స్వధర్మ నష్టమని వీరి భావన. అలాగని తెలుగునిచేరదీయలేదు. ఇంట్లో అంతా సంస్కృతమే. కూడుబెట్టే భాష సంస్కృతమేనని వీరి నమ్మకం. అందుకే శాస్త్రిగారిని మూడవ తరగతిలోనే 'బడి' మాన్పించారు. కులవిద్యలు కూటికనవసరమని 'వైదిక విద్య'లో ప్రవేశపెట్టారు. తెలుగు, ఇంగ్లీషు చదువుకోవాలనే బలమైన వీరి కోరికకు తండ్రి, చిన్నన్నలు అడ్డుగోడగా నిలిచారు. వీరి పెద్దన్న గారి ప్రోత్సాహంతో తెలుగు వచనం, కావ్యాలు చదవడం మొదలుపెట్టారు. వీరేశలింగంగారిని, బ్రహ్మసమాజ సిద్ధాంతాలని చదివిన మీదట కులవిద్యల మీద నిరసన పెరిగింది. తెలుగు మీద పద్యం కంటే వచనం మీద ఇష్టం పెరిగింది. చిన్నప్పటి నుంచే కథలు రాయాలనే కోరిక మెండుగా ఉన్నా 1915 నాటికి కథరాసే అవకాశం అనుకోకుండా వీరికి కలిగింది. 'ఆంధ్రపత్రిక'లో పనిచేసే కోటంరాజు పున్నయ్య పత్రిక కోసం అప్పటికప్పుడు ఒక కథ రాసివ్వమంటే ఒక గంట వ్యవధిలో రాసిచ్చారు. దానిపేరు 'ఇరువురమొక్కచోటికే పోదము' ఇది వీరి తొలికథ.

మొత్తంగా వీరివి 75 కథలు ఇందులో 65 సాంఘీకాలు, 10 చారిత్రకాలు అని, వీరి కథల మీద పరిశోధన చేసిన 'చామర్తి కనకయ్య' గారు చెప్తారు. మొదట్లో సరళ గ్రాంథికంలో రచనలు చేసినా, తర్వాత పూర్తి వ్యావహారికంలో కథలు రాశారు. తెలుగుతనానికి చిరునామాగా మారారు. జాతి కథకునిగా గుర్తింపు పొందారు.

ఆత్మాభిమానం మెండుగా గల మనిషి వ్యక్తిగతంగానూ, సాహిత్య, కళారంగాల్లోనూ మచ్చలేని జీవితం వీరిది. సున్నిత మనస్కులు, విశాల భావాలు గలవారు, కొన్ని విషయాల్లో చాలా ఖచ్చితమైన మనిషి. ముఖ్యంగా తెలుగు భాషంటే వల్లమాలిన మమకారం కలిగిన వీరి 'శుభీకే శిర ఆరోహ!' అనే కథ హిందీ ఆధిపత్యాన్ని నిరసించేదే. అవకాశమున్న ప్రతిచోటా తెలుగుభాష, సంస్కృతుల గొప్పతనాన్ని తెలియజేస్తారు. పరాయిభాషల ఆధిపత్యాన్ని నిరసిస్తారు. అందుకే 'తెనుగు భాషలో మధురాతి మధురమైన తెనుగు భాషలో – నా జాతివాళ్ళు చిన్నచూపే చూస్తూ ఉండినా, మాధుర్యం గుర్తించి శక్తిన్నీ అవగాహన చేసుకుని పాశ్చాత్యులు కూడా ముక్తకంఠంతో కీర్తించిన నా మాతృభాషలో కలం పట్టి నాలుగు బంతులు

రాసే అదృష్టం నాకు కలిగింది' అని తెలుగు కథలు రాసి మురిసిన వారు, మనం మురుసుకునేలా చేసినవారు శ్రీపాద.

తెలుగు భాషలోని తీయదనం స్త్రీల దగ్గరే ఉందంటూ "జాతీయమైన తెలుగు భాష కావాలంటే స్త్రీల దగ్గరే నేర్చుకోవాలి, మర్యాదగల తెలుగు భాష కావాలంటే మళ్ళీ క్షత్రియ రమణుల దగ్గర నేర్చుకోవాలి, మరో దారి లేదు" అంటారు. ఇటువంటి తెలుగులో తెలుగు కథానిక/కథ జీవనదిలా కొనసాగుతోంది. ప్రాచీన కాలం నుంచి, పాశ్చాత్య సాహిత్య ప్రభావం పడిన దగ్గర నుంచీ కథగా, కథానికగా ప్రవహిస్తూనే ఉంది. ఇతర జాతులకి, దేశాలకి ఎంతో కథావాఙ్మయ భిక్ష పెట్టిన గడ్డ, భారతగడ్డ. భారతీయ కథా సాహిత్యంలో తలమానికంగా చెప్పే 'గుణాఢ్యుని', 'బృహత్కథ' తెలుగు నేలపై పురుడుపోసుకుంది. అటువంటి తెలుగు నేలపై ఎంతో కథాసాహిత్యం పరిఢవిల్లుతూనే ఉంది. అసలు కథ చెప్పడం, వినడం మానవ స్వభావంలో ఒక భాగం అందుకే కథ మనిషి జీవితంతో పెనవేసుకుపోయింది. ప్రతిభావంతులైన కథకులు తమ కథల ద్వారా వారి కాలం నాటి సమాజాన్ని చిత్రించారు. తనను తాను దిద్దుకోటానికి సమాజాలకి అవి పాఠాలుగా నిలిచాయి. వారు భావితరాలకి ఆదర్శంగా నిలిచారు. అటువంటి తెలుగు కథకుల్లో శ్రీపాద ఒకరు. ఆధునిక తొలి తెలుగు కథగా 'దిద్దుబాటు' ఆ కథకునిగా గురజాడ తెలుగు కథానికకు మేలుకొలుపు పాడారు. వారి ఆశయాలకు కొనసాగింపా? అన్నట్లు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారి కథలు నిలుస్తాయి.

శ్రీపాద తమ కథలను 'చిన్నకథ' లనే పిలిచారు. కథ, కథానిక లన్న పేరు వాడలేదు. వీరి కథలు పెద్దవిగా ఉండటం వలన కొందరు విమర్శకులు వీటిని 'పెద్దకథలు' అన్నారు. 'చిన్న నవలలు' అనీ, 'నవలిక' అని కొందరు పిలిచారు. ఏమైనా శ్రీపాద వారి కథలు లక్షణపరంగా సంప్రదాయకథలు,ఆధునిక కథానికల కలబోతగా ఉంటాయి.

కథా వస్తువుని ఎంచుకోవడం, కథను నడిపించటంలో వీరిది ప్రత్యేకశైలి. సామాజిక సమస్యలని గుర్తించి వాటి నేపథ్యంలో కథావస్తువును ఎంచుకోవడం వీరి చాలా కథలు ఈ కోవకిందకి వస్తాయి. అయితే ఎక్కడా సంఘటనలే కథను కల్పించినట్లు అనిపించదు. కథ ఎంపికకు మూలమైన ఆ సంఘటనలే కథలో సహజంగా ఇమిడి పోయేలా అల్లుకోవడం, సన్నివేశాలు కల్పించుకోవడం వీరి ప్రతిభకు నిదర్శనం. అయితే కొన్ని కథలు అప్పటి వాస్తవ సంఘటనలని ఆధారం చేసుకుని రాశారు. ఉదా. 'అన్నంతపనీ జరిగింది' కథలో వ్యావహారిక భాషని సమర్థిస్తూ రాసిన ఈ వాక్యాలు కల్పించినట్లుగాక సహజంగా కథలో అమరిపోయేలా ....." అదేనోయ్! వ్యావహారికం దేశం అంతటా అప్పుడే పాకిపోయింది కాదూ! మహాదిట్టమైన వాడోయ్ గిడుగు రామమూర్తి పంతులు. నవీన వాఙ్మయ నిర్మాతలయిన యువకులనందర్నీ తోపు చేసుకున్నాడు పంతులు. ముసలి తలకాయలు గ్రాంథికమో అంటూ యెంత గోలపెడితే మాత్రం ఆ వాదం యింకెన్నాళ్ళ నిలుస్తుందీ! మా అమ్మాయిక్కూడా రామమూర్తి పంతులు వాదమే నచ్చింది...." అంటూ వ్యావహారిక భాష ప్రాముఖ్యాన్ని దాని 'చేవ'ని, పెద్దల ప్రయత్నాలని, గ్రాంథిక వాదులగోలని నేర్పుగా ప్రస్తావిస్తారు. అలాగే 'శుభకే శిర ఆరోహ!" అనే కథలో హిందీ భాష, సంస్కృతులు తెలుగుపై సాగించే పెత్తనాన్ని ఎత్తిచూపి ఎద్దేవా చేస్తారు. అలాగే 'ఇలాంటి తవ్వాయి వస్తే' కథతో కింది కులాలు మతాలు మారటం, గౌరవం కోసం, రక్షణకోసం ప్రయత్నించటం వివరిస్తారు. ఇటువంటి కథలతో పాటు మిగతా కథల్లో కనిపించే అంశాలు చూద్దాం... వైదిక బ్రాహ్మణ కుటుంబాల్లోని స్త్రీలు, రెడ్డి, వెలమ, క్షత్రియ స్త్రీలు కనిపిస్తారు. వీరితో చిన్నవాళ్ళ, పెద్దవాళ్ళు, దాసీలు, సంసారులు, వేశ్యలు, వితంతువులు, రాణివాసం వారు పలు తెరగులు. వీరి సమస్యలని

పలుకోణాల నుండి చిత్రించారు. ముఖ్యంగా స్త్రీల శ్రమకి గౌరవం లేకపోవడం, పురుషాధిపత్య సమాజంలో స్త్రీల పరిస్థితి కింది కులాలు అభ్యున్నతి, ప్రేమ వివాహాలు మనుషుల కోసం మతం, శాస్త్రాలు, దేవుళ్ళు ఉపయోగపడాలి గాని, వాటికోసం మనుషులు అన్నట్లు ఉండకూడదంటారు. మనిషికి గుణం ముఖ్యం గాని కులం కాదు అంటారు. ఇలా వీరు ఆనాడు లేవనెత్తిన పలు సమస్యల్లో కొన్ని లేవు. కొన్ని అట్లానే ఉన్నాయి. ముఖ్యంగా స్త్రీల విషయం.

ఇంటిపని, వంటపని, పిల్లల్ని కనడం, పెంపకం పూర్తిగా స్త్రీలచే అనే భావం నేటి సమాజంలో ఇంకా ఉంది. సాంకేతికంగా వచ్చిన అభివృద్ధి జరిగి అందుబాటులోకి వచ్చిన 'గ్రైండర్స్', 'మిక్సీలు', 'వాషింగ్‌మెషిన్', 'కిచెన్‌వేర్' ఇలాంటికి స్త్రీల పని భారాన్ని తగ్గిస్తున్నా పనిమాత్రం స్త్రీలదే. ఆధునిక కాలంలో ఉద్యోగ బాధ్యతలు చూసుకుంటూనే ఇంటిపని చూసుకోవాలి. శ్రీపాద ఆనాడే స్త్రీ పురుషుల సంబంధాలలోని అసమానతలు, స్త్రీల శ్రమ దోపిడిని చక్కగా క్రమబద్ధీకరించిన కుటుంబ వ్యవస్థలోని పురుషుల స్వార్థాన్ని, స్త్రీల స్వార్థాన్ని, స్త్రీలలో ఉండే రకరకాల మనస్తత్వాలు, అధికారం చెలాయించాలనే పురుషాధిపత్య భావజాలాన్ని చెప్పి స్త్రీలకు మేలు కలిగించే మార్గాన్ని సూచిస్తారు. ఇల్లాలు ఇంటిపని భారంగా భావించదు. పైగా తనవారికోసం తను పని చేసుకుంటున్నందుకు ఆనందం కూడా ఉంటుంది. అయితే ప్రేమగా, ఇష్టపూర్వకంగా స్వేచ్ఛగా పనిచేయడం వేరు. ఆ పనులు ఆమె, ఆడపిల్లలు తప్ప మగపిల్లలు, మగవాళ్ళు చేయడం నామోషి అనడం, అది ఆడవాళ్ళ పనే అనడం నిర్బంధం అవుతుంది. శ్రీపాదకథల్లో ఈ రెండురకాల పని అంటే పరాయికరణకు గురైన, గురికాని ఆడవాళ్ళ శ్రమకి మధ్య తేడాను చూపిస్తారు. ఆ కాలంలో వితంతువుల సమస్య తగ్గినా ఇంట్లో స్త్రీలకి తప్పటం లేదు. ఇటువంటి ఒకటి రెండు కథలని స్త్రీ సమస్యల నేపథ్యంలోంచి చూద్దాం.

<u>**కొత్తచూపు**</u> ఈ కథ పూర్తిగా కొత్త పద్ధతిలో నడిచింది. ఇంగ్లీషు చదువులు, ఆత్మరక్షణ విద్యలు, పెళ్ళి విషయంలో అమ్మాయికి స్వేచ్ఛ ఉండటం నలుగురిలో స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు చెప్పగలగడం ఈ కథలో చూస్తాం. నవంబరు 1948లో ఈ కథ అచ్చులో వచ్చింది. "ముదితల్ నేర్వరాని విద్యగలదే ముద్దార నేర్పించినన్" అని మన పెద్దలు చెప్పిన మాటకి లక్ష్యప్రాయంగా రాసిన కథా అనిపిస్తుంది. 'ఆకాశంలో సగం' అని మావో అన్నట్లు. స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని ఆనాడు శ్రీపాద ఉద్దేశించి రాసిన కథ ఇది.

ఈ కథలో ప్రధాన పాత్ర 'అన్నపూర్ణ'. ఈమె రామశాస్త్రి, రాజేశ్వరిల ఏకైక కుమార్తె. తల్లిదండ్రులు ఈమెను ఆధునిక పద్ధతుల్లో పెంచారు. వైదిక కుటుంబాల్లో కట్టుబాట్లు దాటుకుని ముందుకు రావాలని పైకి కనిపించే వాస్తవం. కాని ఆడపిల్లలని తక్కువగా చూడకుండా వాళ్ళని చదివించాలి అని ఆనాటి సమాజానికి శాస్త్రిగారి సూచన. అందుకే పట్నంలో ఉంచి ఇంగ్లీషు చదివిస్తాడు. అలాగే వీరముష్టి సుబ్బయ్య దగ్గర అన్నపూర్ణకి 'సాముగరిడీలు' నేర్పిస్తారు. పురుషాధిపత్య సమాజంలో స్త్రీలు ఆత్మరక్షణ విద్యలు నేర్చుకోవడం చాలా అవసరం అని ఆనాడు వారు రాసిన విషయాలు నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఊరంతా తనని చూసి నవ్వినా పట్టించుకోకుండా తన దగ్గర పెరిగే మగపిల్లలతో అన్నపూర్ణ చేత కుస్తీ చేయిస్తాడు.

పెళ్ళి విషయంలో మగపెళ్ళివారు కోరేకోరికలకు అంతు ఉండదు. ఏకపక్షంగా ఆడపెళ్ళివారిపై ఆధిపత్యం చెలాయిస్తుంటారు. పెళ్ళికూతురికైతే మాట్లాడే స్వేచ్ఛ తక్కువే. ఇటువంటి వాటి మీద తిరుగుబాటు చేస్తాడు. శ్రీపాద ఈ కథలో అన్నపూర్ణ చేత...." ఇప్పుడు వరయోగ్యత నిర్ణయించవలసినవారు.... మీ

వంటి తలపండిపోయిన వృద్ధులు కారు". తెనుగు కన్యలం మేమిప్పుడు చూసుకోవలసినవరయోగ్యత చక్కదనం కాదు, చదువూ కాదు. ఐశ్వర్యం కానేకాదు. ఇవన్నీ తెనుగు యువతిని బానిసనిచేశాయి. ఈ లక్షణాలున్న తెనుగు యువకులింత వరకూ చక్రవర్తులుగా చెలామణీ అయినారు, కాని అలాంటి వారిక వివాహానికి అర్హులుకారు". బతికినంతకాలమూ జీవితంలో స్త్రీలు తమతో సహకరించుకోవాలంటే యువకులిప్పుడు గడించుకోవలసిన యోగ్యతలు, శౌర్యం, బలపరాక్రమాలు, తెగబడి యుద్ధంచేసే ధైర్యం ........ ఇలా పెళ్ళిపెద్దల ముందు ధైర్యంగా మాట్లాడుతుంది. తానాశించినట్లు తయారైన కూతురిని చూసి రామశాస్త్రి గర్వపడతాడు. తల్లి పొంగిపోతుంది. కొడుకు ఉద్ధరించేవాడు. కూతురు పరాయిది అనే భావన పోయి ఆడపిల్లలని మగపిల్లలతో సమానంగా పెంచాలని సూచిస్తాడు. 'స్త్రీలు వంటింటి కుందేళ్ళు కాదు' అని సూటిగా చెప్తాడు. కచ్చితమైన జవాబ్లా 1928లో రాసిన ఈ కథలో 'పూర్ణ' ప్రధాన పాత్ర. చిట్టెమ్మ, సీతారామయ్య, జానకిరామయ్యా ముఖ్యపాత్రలు. ఇందులో ప్రధాన అంశం. మనుషుల జీవితాలు బాగుపడటానికి శాస్త్రాలు, మతాలు, పనిచేయాలి గాని మనుషులు సుఖంగా లేకుండాజేసే ఈ ఆచారాలు, శాస్త్రాలు ఎందుకూ అని ప్రశ్నిస్తాడు.

మనుష్యులను అన్నివిధాల విడతీసిన శాస్త్రాలు యింకా లోకంలో యెక్కడేనా వున్నాయా?". ఈ కర్మ భూమిలో ఈ పుణ్యభూమిలో - సారం విరిగిపోయిన యీ చౌటిపత్రంలో తప్ప మరెక్కడా లేవు". "బావా! ఇంకెందుకూ? వెధవలూ మళ్ళీ పెళ్ళాడితే పనికిరాని మతం వెధవలుంటే పనికొస్తుందా? వొకదారీ తెన్నులేని మతాన్ని లక్ష్యపెట్టడం యెందుకూ?......." అని..... నావంటి వాళ్ళంతా యీదుర్గతి దేవుడు కలిగించిందే అనుకుంటున్నారు గాని మనుష్యులు అందులోనూ మొగాళ్ళు - వేదశాస్త్రాలు చదువుకున్న బ్రాహ్మలు కలిగించిందని తెలుసుకున్నారంటే వాళ్ళవుసురు తగిలి యీ దేశంఅంతా వొక్కక్షణంలో బుగ్గయిపోతుంది....." అని హెచ్చరిస్తాడు.

అలాగే సాగర సంగం కథలో అంటరాని కులాలుగా చెప్పే మాలమాదిగల మధ్య ప్రేమపెళ్ళికి కులం అడ్డుగా నిలిస్తే ప్రేమ ముఖ్యం మనుషులు ముఖ్యం కులం కాదని పెళ్ళి జరిపిస్తాడు. అలాగే వెలమలు, రెడ్లు, క్షత్రియ బ్రాహ్మణ మొదలైన కులాల్లోనూ ప్రేమ పెళ్ళిళ్ళు జరిపిస్తారు.

వీరి కథల్లో స్త్రీ పాత్రలు చాలా ఉన్నతంగా, ఆదర్శంగా ఉంటాయి. వీరి మొదటి కథ "ఇరువుమొక్కచోటికేపోదము"లో వెంకమ్మ ప్రేమపాశములో బంగారమ్మ, ప్రణయ తపస్సులో సుబ్బమ్మ, ప్రణయభంగంలో సరసు, 'కన్యాకాలేయత్నాద్వరితా'లో రంగనాయికి, జానకి, అన్నపూర్ణకథలో ఉన్నతమైన స్త్రీపాత్రలుంటాయి. ఇది ఒక పార్శ్వమైతే ప్రధాన పురుష పాత్రలు స్త్రీల అభ్యున్నతికి తోడ్పాదునందించేవిగా ఉంటాయి.

వీరి కథల్లో బాగా ప్రాచుర్యం పొందిన కథలు చాలా ఉన్నాయి. అన్నింటిలోనూ స్త్రీల సమస్యలని చిత్రించారు. మచ్చుకి రెండు కథలని మాత్రం స్థూలంగా ప్రస్తావించాను. స్త్రీల అభ్యున్నతికికృషిచేసిన తొలితరం కథారచయితలోల వీరొకరు.

**ఉపయుక్త గ్రంథ సూచి -**


శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి కథలు. 1,2,3 భాగాలు.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి కథలు. అనుభవాలూ, జ్ఞాపకాలూ.